

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు


ఎమ్మెల్యే కంబాల జోగులు

రాజాం: నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కంబాల జోగులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడిన ఆయన కొత్త ఏడాది అందరికీ సుఖసంతోషాలను ఇవ్వాలని ఆకాంక్షించారు. అందరూ ప్రశాంత వాతావరణంలో ఆనందంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలన్నారు.

ముగిసిన సోషల్ ఆడిట్

రాజాం: మండలంలోని పలు గ్రామాల్లో పది రోజులుగా ఉపాధి హామీ పనులు జరిగిన తీరుపై జరుగుతున్న సోషల్ ఆడిట్(సామాజిక తనిఖీ) ఆదివారంతో ముగిసింది. వీఆర్‌అగ్రహారం, గుయ్యానవలస గ్రామాల్లో ఉదయం గ్రామసభలు నిర్వహించి, ప్రజల నుంచి అభ్యంతరాలను డీఆర్‌పీలు స్వీకరించారు. మండలం మొత్తాన్ని ఓ యూనిట్‌గా తీసుకుని, సామాజిక తనిఖీలు నిర్వహించి, గుర్తించిన అక్రమాలు, లోపాలను ప్రజా వేదికలో వివరించనున్నామని ఎస్‌ఆర్‌పీ చినబాబు తెలిపారు. ప్రజావేదిక నిర్వహించే తేదీ, సమయాన్ని త్వరలో ప్రకటిస్తామన్నారు.






















క్లుప్తంగా

అమ్మవార్లకు చల్లదనం



అమ్మవార్లకు చల్లదనం చేసేందుకు వెళ్తున్న భవానీ భక్తులు

మెంటాడ: మండల కేంద్రంలోని శ్రీదుర్గామల్లీశ్వరి పీఠం భవానీలంతా గ్రామంలోని పైడితల్లి, జట్లమ్మ, నూకాలమ్మ, బంగారమ్మ, పూడమ్మ, పోలిపిల్లమ్మవార్లకు పసుపు, కుంకుమలతో ఆదివారం చల్లదనం చేశారు. గడిచిన పదిహేనేళ్లుగా దీక్షాధారణ చేపడుతున్నామని, దీక్ష రోజుల్లో దీపోత్సవం, అగ్నిగుండ తొక్కడం, అన్నదానం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని గురుభవానీ తెలిపారు.

హరిదాసు సందడి



హరిదాసుకు బియ్యం కానుకగా వేస్తున్న దృశ్యం

రాజాం: పట్టణంలో హరిదాసు సందడి చేశారు. ఆదివారం ఉదయం పలు వీధుల్లో హరినామ సంకీర్తలతో తిరుగాడుతూ కనిపించారు. ప్రతీ ఇంటి వారు ఆయన కలశంలో బియ్యం, దక్షిణ వేశారు. చిన్నారులు ఆయనను వెంబడిస్తూ కేరింతలు కొట్టిన దృశ్యాలతో పండగ వాతావరణం తలపించింది. ఏటా సంక్రాంతి పండగకు ముందురోజుల్లో హరిదాసు, కొమ్మదాసుడు ఇలా ప్రజలను పలకరిస్తూ గ్రామాల్లో సంచరిస్తుండడం గమనార్హం.

రాయితీపై పశుగ్రాసం విత్తనాలు



రైతులు సాగు చేస్తున్న పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న ఏడీ జయప్రకాష్

రాజాం సిటీ: సబ్సిడీ(రాయితీ)పై పశుగ్రాసం విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పశుసంవర్ధక శాఖ ఏఈ బొత్స జయప్రకాష్ తెలిపారు. ఆదివారం మండల పరిధిలోని కొండంపేట, కొత్తవలస గ్రామాల్లో రైతులు పెంచుతున్న పశుగ్రాసాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేజీ రూ.92 ఉన్న విత్తనాలు 75 శాతం రాయితీపై రూ.23కే లభిస్తున్నాయని, పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన అవసరం

- ఆర్డీవో సాయిశ్రీ



వ్యాన్‌ను ప్రారంభిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ

బొబ్బిలి: రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం(ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్)ల వినియోగంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండడం అవసరమని ఆర్డీవో సాయిశ్రీ అన్నారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఈవీఎంల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన మొబైల్ వ్యాన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ వ్యాన్ ద్వారా నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు సిబ్బంది ఈవీఎంల ద్వారా ఓటుహక్కు ఎలా వినియోగించుకోవచ్చన్న దానిపై అవగాహన కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ డోల జనార్దనరావు, డిప్యూటీ తహసీల్దార్లు బలివాడ గౌరీశంకర్, రెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభ



వన్నలిలో గ్రామసభలో వివరాలు వెల్లడిస్తున్న డీఆర్‌పీ శ్రీనివాసరావు

రేగిడి: మండలంలోని వన్నలి గ్రామంలో ఆదివారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం పనులు జరిగిన తీరుపై చేసిన సోషల్ ఆడిట్ అంశాలను డీఆర్‌పీ శ్రీనివాసరావు వెల్లడించారు. గత నాలుగు రోజులుగా గ్రామంలో జరిగిన సామాజిక తనిఖీ(సోషల్ ఆడిట్)ల్లో పనుల్లోని లోపాలు, అక్రమాలు ఎక్కడైనా జరిగాయా అనే విషయం గమనించామన్నారు. వీటిపై ప్రజల నుంచి అభ్యంతరాలు కూడా స్వీకరించామన్నారు. మొత్తం రూ.50 లక్షలతో 41 పనులు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో తేలిందన్నారు. కార్యక్రమంలో ఏపీవో ఎస్.హరనాథరావు, సర్పంచ్ గార రమణ, టెక్నికల్ అసిస్టెంట్ యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే.. అభివృద్ధి, సంక్షేమం

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముగింపు సభలో మంత్రి బొత్స సత్యనారాయణ
- వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యం కావాలి : జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, పక్కనే ఎమ్మెల్యే శంబంగి

బొబ్బిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మండలంలోని పక్కి గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికారు. ప్రజలకు ప్రభుత్వం చేసిన మేలు వివరించడమే లక్ష్యంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన ప్రజాప్రతినిధుల దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరిస్తున్నామని, అలాగే ఏ ప్రాంతానికి ఏం అభివృద్ధి పనులు కావాలో అడిగి మరీ తెలుసుకుని, చేయడం జరుగుతోందన్నారు. బొబ్బిలి నియోజకవర్గంలోని 94 గ్రామ సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన ఎమ్మెల్యే శంబంగికి తన అభినందనలన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తపన అని, ఆ దిశగా ఆయన పాలన కొనసాగిస్తున్నారన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా లబ్ధిదారుల వద్దకే పథకాలు అందిస్తున్న ఘనత ఆయనదేనన్నారు. తమ ప్రభుత్వం ద్వారా ప్రజలందరికీ మేలు చేశాం కనుకే ప్రజల్లో ధైర్యంగా తిరగగలుగుతున్నామన్నారు. గతంలో టీడీపీ హయాంలో ప్రజలు చాలా మోసపోయారన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీల్లో కనీసం 10 శాతం హామీలు కూడా అమలుచేయలేని దుస్థితి అని విమర్శించారు. ఇప్పుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలోని 99.5 శాతం హామీలు అమలు చేసి, దేశంలోనే గొప్ప ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకున్నారన్నారు. బొబ్బిలి నియోజకవర్గ విషయానికి వస్తే గతంలో మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన రాజులు తాము పలానా అభివృద్ధి చేశాం.. ఇన్ని సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులకే ఇచ్చామని ప్రజల్లోకి వచ్చి చెప్పగలరా అని ప్రశ్నించారు. ఇప్పుడు ఇదే విషయాన్ని తమ ఎమ్మెల్యే శంబంగి చెప్పుకోగలరు తెలుసా అన్నారు.



సభకు హాజరైన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు

ప్రతీ సచివాలయం పరిధిలో అభివృద్ధి..

ఇప్పటివరకు తమ ప్రభుత్వం అమలు చేసిన పథకాల్లో ఏ ఒక్క పథకంలోనూ ఇంతవరకు అవినీతి జరిగిందన్న దాఖలాలు లేవన్నారు. ఇదే తమ ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శమన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలో అభివృద్ధి పనులకు రూ.20 లక్షలు కేటాయించి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత వైఎస్సార్ సీపీదేనన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్ని రంగాల్లో అన్నివర్గాల వారికి సమాన ప్రాధాన్యమిస్తూ అందరివాడిగా పేరుతెచ్చుకున్నారన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేస్తున్న మేలును చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు, ఎల్లోమీడియా లేనిపోని ఆరోపణలతో బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. బొబ్బిలికి ఆర్డీవో కార్యాలయం తీసుకువస్తానని చంద్రబాబు గతంలో మోసం చేశారని, వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బొబ్బిలి, చీపురుపల్లి రెవెన్యూ డివిజన్లను ఏర్పాటు చేశారన్నారు. జనమంతా వైఎస్సార్ సీపీ వెంటే ఉన్నారని, వచ్చే ఎన్నికల్లోనూ తమ పార్టీ విజయం ఖాయమని జోష్యం చెప్పారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కాంక్షించే ప్రతిఒక్కరూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటు వేసి, మరోసారి గెలిపించాలని కోరారు.

సమయం ఆసన్నమైంది..

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైందని, ప్రజాప్రభుత్వమైన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఇదే నియోజకవర్గంలో మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు నాయకత్వంలో మరోసారి పార్టీ జెండా ఎగరాలన్నారు. ప్రతీ సచివాలయం పరిధిలోని గ్రామాల అభివృద్ధికి రూ.20 లక్షలు కేటాయించి, అన్ని ప్రాంతాల్లో 70 శాతం మేర పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజలన నమ్మించేందుకు ఇక్కడ టీడీపీ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మవద్దన్నారు. రూ.100 కోట్ల ఇంటింటికీ తాగునీరు అందించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదేనన్నారు. రానున్న ఎన్నికల్లోనూ తమ పార్టీని ఆదరించి, అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పూర్తి చేసిన తొలి ఎమ్మెల్యేగా శంబంగి నిలిచిపోతారన్నారు. మహిళలు తాకట్టుపెట్టిన బంగారం కూడా తెచ్చి ఇస్తానని మోసం చేసిన చంద్రబాబును మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు మాట్లాడుతూ బొబ్బిలి నియోజకవర్గంలోని ప్రతీ గడపకు వెళ్లి, వారి సమస్యలు విని, తీర్చిన శంబంగిని అభినందించారు. ఎమ్మెల్యే శంబంగి మాట్లాడుతూ మంత్రి బొత్స సత్యనారాయణ సహకారంతోనే బొబ్బిలిని అభివృద్ధి చేయగలిగానన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి తనతో పాటు వచ్చిన నాలుగు మండలాలు, మున్సిపల్ నాయకులకు కృతజ్ఞతలన్నారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పరిమి రాజేశ్వరరావు, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ ఎస్వీ మురళీకృష్ణారావు, ఏఎంసీ చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు, నాలుగు మండలాల జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, ఎంపీపీలు, పార్టీ మండల అధ్యక్షులు, జెడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి స్వాగతం



కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ రాజాం మండలం, పెనుబాక గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు 2024 అంకెల రూపంలో ఏర్పడి, అందరి దృష్టినీ ఆకర్షించారు. ఈ ఏడాది అంతా అందరికీ సుఖసంతోషాలను ఇవ్వాలని ఆకాంక్షించారు.

ధాన్యం తేమశాతం పరిశీలన



రేగిడిలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న టెక్నికల్ సిబ్బంది

రేగిడి: రైతులు పండించిన ధాన్యాన్ని టెక్నికల్ సిబ్బంది పరిశీలిస్తున్నారు. ఆదివారం మండలంలోని ఆడవరం, లక్ష్మీపురం, కొమిర, రేగిడి తదితర గ్రామాల్లో ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. రైతులు నూర్పిడి చేసిన ధాన్యాన్ని గమనించి, తేమశాతం ఏ విధంగా ఉందన్న విషయం తెలుసుకుంటున్నారు. చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు జరుగుతుందని, రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల నియామకం

రామభద్రపురం: వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మండల కమిటీలను నియమించడం జరిగింది. రామభద్రపురం మండల పార్టీ అధ్యక్షుడిగా అప్పికొండ లక్ష్మణనాయుడు, ఉపాధ్యక్షులుగా కటికి చిన్నారావు, డర్రు పైడిరాజు, జనరల్ సెక్రటరీలుగా జనరల్ సెక్రటరీలుగా పువ్వల మురళీమోహన్, సోముల కుమారి, పెద్దింటి పైడిపునాయుడు, కడుపుకూటి రమ్య, సెక్రటరీలుగా గంట సత్యనారాయణ, తాట్రాసు రామకృష్ణ, శింగనపల్లి త్రినాధరావు, రౌతు తవుడు, వెంక జ్యోతి, బి.శ్రీదేవి, మండల సన్యాసిరావు, జాయింట్ సెక్రటరీలుగా పూడి సత్యం, పెంకి పుష్పమ్మ, మామిడి శారద, మీసాల రామారావు, గిరడ భాస్కరరావు, జి.పార్వతి, వర్రి శివుడు, మూడడ్ల చిన్నమ్మ, దుంప భాస్కరరావు, బి.ప్రకాష్‌రాజ్, గొట్టాపు రాజు, మామిడి జయశ్రీ, శిష్టు గౌరునాయుడు నియమితులయ్యారు.



రామభద్రపురం: అప్పికొండ లక్ష్మణనాయుడు (రామభద్రపురం మండల పార్టీ అధ్యక్షుడు)

బాడంగి: పార్టీ మండల కమిటీ నియామకం జరిగింది. బాడంగి మండల పార్టీ అధ్యక్షుడిగా బొమ్మినాయుని వెంకటనాయుడు, ఉపాధ్యక్షులుగా యామల శివప్రసాద్, కంచిపాటి సూర్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శులుగా వాసిరెడ్డి శంకరరావు, గర్బాపు స్వామినాయుడు, తెర్లి శ్రీనివాసరావు, గొట్టాపు రామారావు, కార్యదర్శులుగా రెడ్డి కృష్ణ, బంకురు సింహాచలం, మెరుపల అప్పారావు, పూడి ఆనందరావు, తెంటు శ్రీదేవి, ఈదుబిల్లి శ్రీనివాసరావు, అల్లు శ్రీరాములు, కుప్ప సింహాచలం, సంయుక్త కార్యదర్శులుగా లచ్చుపతుల సావిత్రి, తామరాపల్లి గాయత్రి, పిన్నింటి కృష్ణ, తెంటు తిరుపతిరావు నియమితులయ్యారు.

తెర్లాం: పార్టీ మండల కమిటీ నియామకం జరిగింది. తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడిగా తెంటు సత్యంనాయుడు, ఉపాధ్యక్షులుగా యర్రా రామినాయుడు, కొరగంజి వెంకట అప్పారావు, ప్రధాన కార్యదర్శులుగా మర్రాపు చిన్నంనాయుడు, చింత ఆదినారాయణ, ఆర్నేపల్లి శివున్నాయుడు, నల్ల సూర్యస్వర్ణ విమలాకుమారి, కార్యదర్శులుగా ఆర్నిపల్లి శంకరరావు, వావిలపల్లి ఆదినారాయణ, గర్బాపు అప్పారావు, నర్సుపల్లి యశోద, శంబంగి సత్యవతి, కర్రి స్వర్ణలత, కర్రి మోహిని, ఎంపీ నాయుడు, సంయుక్త కార్యదర్శులుగా దాలి రామకృష్ణ, తెర్లి పైడన్న, ఎం.శంకరరావు, అలజంగి శేఖర్, గుల్లిపల్లి సుధ, వల్లూరి అప్పారావు, ఉత్తరావల్లి శ్రీనివాసరావు, ఎం.అప్పన్న నియమితులయ్యారు.



తెర్లాం: తెంటు సత్యం నాయుడు (తెర్లాం మండల పార్టీ అధ్యక్షుడు)

మెంటాడ: పార్టీ మండల కమిటీ నియామకం జరిగింది. మెంటాడ మండల పార్టీ అధ్యక్షుడిగా రాయిపిల్లి రామారావు, ఉపాధ్యక్షులుగా తాడ్డి రామునాయుడు, మరడాన సింహాచలం, జనరల్ సెక్రటరీలుగా కర్రి సంధ్య, సూర్రెడ్డి హైమావతి, కలిశెట్టి సూర్యనారాయణ, కోశాధికారిగా చప్ప సన్యాసులు, కార్యదర్శులుగా పల్లి అప్పలనాయుడు, చెల్లూరు సునీత, లచ్చిరెడ్డి సత్యవతి, కొర్రాయి సంతోష్, రేగిడి రాంబాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వాకపల్లి లక్ష్మి, పల్లి అప్పలరాము, సారిక సత్యవతి, బాయి అప్పారావు, తాడ్డి నారాయణరావు, సూర్రెడ్డి అడివమ్మ, బంకపల్లి పద్మ, దాసరి భానుమతి, గండి అలివేణి, కొర్రాయి కళావతి, గెంజేటి శ్రీను, మహంతి జానకి, రాయిపల్లి సూర్యనారాయణ, యిమ్మాది ప్రకాష్, వైకుంఠపు ఈశ్వరమ్మ నియమితులయ్యారు.



మెంటాడ: రాయిపిల్లి రామారావు (మెంటాడ మండల పార్టీ అధ్యక్షుడు)

బొబ్బిలి: వైఎస్సార్ సీపీ మండల కమిటీ సభ్యుల నియామకం జరిగింది. పార్టీ బొబ్బిలి పట్టణ అధ్యక్షుడిగా చోడిగంజి రమేష్‌నాయుడు, ఉపాధ్యక్షులుగా బొమ్మా అప్పారావు, పోల కృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా కింతలి శ్రీనివాసరావు, సుంకరపల్లి వాసంతి, సబ్బి రమణ, గునాన శ్రీరామ్మూర్తి, బందలుప్పి సీతారామ్మూర్తి, కార్యదర్శులుగా చంద్రపూడి రమేష్, మహదేవ్ రాజారావు, రాయలు బుచ్చి వెంకటరావు, రెడ్డి సత్యంనాయుడు, ఊళ్ల మంగమ్మ, చల్లపల్లి అప్పారావు, ఆశపు సత్యనారాయణ, లొట్టి రవి, షేక్ జరీనా, మేడి వేణుమాధవ్, సంయుక్త కార్యదర్శులుగా వెలగాడ రాము, కొర్లాపు ఆదినారాయణ, పురం రామకృష్ణ, నీలామరి సునీత, బంగారు చిన్నికృష్ణ, నెల్లిమర్ల ఉమామహేశ్వరరావు, షేక్ అన్వర్‌భాషా నియమితులయ్యారు.

మండలానికి సంబంధించి..

పార్టీ మండల అధ్యక్షుడిగా ఉత్తరావిల్లి అప్పలనాయుడు, ఉపాధ్యక్షులుగా అక్కేన గౌరమ్మ, వెలగాడ శ్రీరాములునాయుడు, ప్రధాన కార్యదర్శులుగా బొత్స పైడపునాయుడు, మరిపి దువ్వినాయుడు, తేలు కృష్ణారావు, మీసాల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా వెలమల సత్యనారాయణ, చింతల రామ్మూర్తి, బొంతలకోటి రామారావు, పప్పల అప్పారావు, ఓలేటి సత్యవతి, కోట గోవిందరావు, పెద్దింటి శంకరరావు, పాలూరి కృష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శులుగా వంగపండు వెంకటరమణ, కల్యాణపు సదానందం, కడుపుకూటి సూర్యారావు, గుణుపూరు దేవి, గుల్ల శ్రీనివాసరావు, పుకలూరు శ్రీనివాసరావు, రెడ్డి త్రినాధరావు, అల్లు రామినాయుడు నియమితులయ్యారు.

సమాజానికి మేలు చేసే రచనలు రావాలి

- సాహితీవేత్త పొదిలాపు శ్రీనివాస్



మాట్లాడుతున్న సాహితీవేత్త పొదిలాపు శ్రీనివాస్

రాజాం సిటీ: రచయితల నుంచి సమాజానికి మేలు చేసే రచనలు రావాలని, ముఖ్యంగా యువత సాహిత్యం, రచనలపై ఆసక్తి పెంచుకోవాలని సాహితీవేత్త పొదిలాపు శ్రీనివాస్ అన్నారు. స్థానిక విద్యానికేతన్ పాఠశాలలో రాజాం రచయితల వేదిక(రారవే) 107వ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన చింతకింది శ్రీనివాసరావు రచించిన 'మున్నీటి గీతలు' అనే నవల గురించి కాసేపు మాట్లాడారు. ఈ నవలలో ఆంధ్రప్రదేశ్ తీరం వెంబడి వందలాది గ్రామాల్లో నివశిస్తున్న జాలరుల జీవితాలను రచయిత చింతకింది శ్రీనివాసరావు చక్కగా ప్రతిబింభించారన్నారు. ఇలాంటి సమాజ జీవిత చరిత్రలనే సమాజం స్వీకరిస్తుందన్నారు. మత్స్యకారులు సముద్రంపైన, వారి భార్యలు సమాజంలో చేపలు అమ్ముతూ పడే కష్టాలను చాలా అద్భుతంగా వర్ణించారన్నారు. మన రాష్ట్రంలోని చాలామంది మత్స్యకారులు ఉపాధి వెతుక్కుంటూ గుజరాత్ రాష్ట్రానికి వలసపోవడం, అక్కడి వ్యాపారుల చేతిలో కళాసీలుగా స్థిరపడి సముద్రంపై వేటాడుతూ పాకిస్తాన్ జనాల్లోకి పోయి అక్కడ జైల్లో మగ్గిపోతూ వారు అనుభవిస్తున్న జీవితాన్ని రచయిత కళ్లకుకట్టినట్లు తెలిపారన్నారు. మత్స్యకారుల మతం, భాష, సంస్కృతి ఇతర సమాజానికి భిన్నంగా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ ఈ నవలను చదివితీరాలన్నారు. సమావేశంలో రాజాపు శాంతారావు, రారవే నిర్వాహకులు గార రంగనాథం, రౌతు గణపతిరావునాయుడు, ఒమ్మి రమణమూర్తి, మక్క అప్పలనాయుడు, నేతేటి గణేశ్వరరావు, పెంకి దయానిధినాయుడు, శాసపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కిటకిట



మాధవబజార్‌లో రంగులు కొనుగోలు చేస్తున్న మహిళలు

రాజాం: కొత్త సంవత్సరం(న్యూ ఇయర్) పండగ పురస్కరించుకుని, మార్కెట్ కిటకిటలాడింది. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ వేసే ముగ్గుల కోసం రంగులు కొనుగోలు చేసేందుకు ప్రజలు దుకాణాల వద్ద బారులుతీరారు. పట్టణంలోని ప్రధాన రోడ్డులో ఉన్న పలు దుకాణాలతో పాటు మాధవబజార్, శ్రీనివాస రోడ్డు, బొబ్బిలి సెంటర్‌లలో తోపుడుబండ్లపై రంగుల విక్రయాలు జోరుగా జరిగాయి. వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు పోటీపడ్డారు. వీటితో పాటు పండ్ల దుకాణాలు, గిఫ్ట్ షాపులు, బేకరీలు, స్వీట్ షాపులు రద్దీగా కనిపించాయి. బిర్యానీ పాయింట్లు సైతం కొత్తగా వెలసి, రూ.100 నుంచి రూ.419 విలువైన బిర్యానీ ప్యాకెట్లు విక్రయించారు.

భగవన్నామస్మరణతోనే మోక్షం



మాట్లాడుతున్న ఆధ్యాత్మిక వక్తలు

రేగిడి: భగవన్నామస్మరణతోనే మోక్షం కలుగుతుందని ఆధ్యాత్మిక వక్తలు జడ్డు జగ్గారావు, రామశేషు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని దత్త పీఠంలో ఆధ్యాత్మిక గురువు కిమిడి సత్యంనాయుడు ఆధ్వర్యంలో జరిగిన జ్ఞానబోధ సభకు హాజరైన వారు ప్రతిరోజూ భగవంతుడిని స్తుతించాలన్నారు. దేవుడిని నమ్ముకోవడం, పూజలు చేయడం ద్వారా సకల పాపహరణం జరిగి, సుఖసంతోషాలు కలుగుతాయన్నారు. మనిషిని తరింపజేసేది తారకమంత్రమని, ప్రతిఒక్కరూ భక్తిశ్రద్ధలతో భగవంతుడి నామం జపిస్తే ముక్తిని పొందుతారన్నారు. కార్యక్రమంలో దత్తపీఠం కన్వీనర్ రుంకు శ్రీనివాసరావు మాస్టార్, పండిత నాగేశ్వరరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు



మాట్లాడుతున్న సీఐ తిరుమలరావు

రామభద్రపురం: రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని సీఐ తిరుమలరావు తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్ చెక్‌పోస్టును ఆదివారం సందర్శించిన ఆయన యువత మత్తుపదార్థాలు తీసుకుని, వాహనాలతో రోడ్లపైకి రావడం వల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. న్యూఇయర్, సంక్రాంతి పండగల నేపథ్యంలో యువత మత్తుపదార్థాల వెంట పడకుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలు వివరించి, తద్వారా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామన్నారు. మండల కేంద్రం అంతర్‌రాష్ట్ర కూడలి కావడంతో ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి గంజాయి, ఖైనీ, గుట్కా వంటివి అక్రమంగా రవాణా జరిగే అవకాశ ఉందని, అందుకే పోలీసులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆయన వెంట ఎస్‌ఐ సురేంద్ర నాయుడు ఉన్నారు.

టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల్లో ప్రతిభకు దోహదం



బహుమతులు పొందిన విద్యార్థులతో నిర్వాహకులు

రాజాం సిటీ: విద్యార్థుల్లో దాగిఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ టెస్ట్(ప్రతిభాపరీక్ష)లు దోహదపడతాయని వైఎస్సార్ సీపీ టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు అన్నారు. స్థానిక ఆర్ఎస్ అకాడమీ ఆధ్వర్యంలో మెరిట్ స్టూడెంట్స్ అవార్డ్ టెస్ట్ ఆదివారం నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేత లెంక రాంబాబు, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మజ్జి మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మహాసప్తాహం



ఆధ్యాత్మిక విషయాలు చెబుతున్న శ్రీనివాసానంద సరస్వతి

సంతకవిటి: మండల కేంద్రంలోని ఆంజనేయ గుడి ఆవరణలో వారం రోజులుగా నిర్వహిస్తున్న మహాసప్తాహం కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా శ్రీనివాసానంద సరస్వతి, కంచుమోజు రామ్మోహనరావు, యాలాల శ్రీనివాసరావులు ఆధ్మాత్మిక ఉపన్యాసం ఇచ్చారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

రూ.2.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం



ఇందిరమ్మ కాలనీలో కొత్తగా సీసీ రోడ్డు వేస్తున్న దృశ్యం

రాజాం: పట్టణ పరిధిలోని సారధి వార్డులో ఉన్న ఇందిరమ్మ కాలనీలో రూ.2.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం ఆదివారం చేపట్టారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంజూరైన నిధులతో ఈ నిర్మాణం చేశామని మున్సిపల్ ఏఈ భాగ్యలక్ష్మి తెలిపారు. మిగిలిన వార్డుల్లో నెలకొన్న సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం



రోగి బీపీ తనిఖీ చేస్తున్న ఆయుర్వేద వైద్యాధికారి సునీల్‌కుమార్

రేగిడి: మండలంలోని చాటాయవలస గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యాధికారి ఎం.సునీల్‌కుమార్ శిబిరానికి వచ్చిన 56 మంది రోగులకు ఆరోగ్య తనిఖీలు చేసి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. మోకాళ్లనొప్పులు, కీళ్లవాతం, రక్తపోటు, మధుమేహం, చర్మవ్యాధులు, జలుబు, దగ్గు, ఆయాసం వంటి వాటికి ఆయుర్వేదంలో మంచి మందులు ఉన్నాయని వైద్యాధికారి తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ ప్రియదర్శిని, ఏఎన్ఎం పిసిని రాజేశ్వరి, యోగా ఇన్‌స్ట్రక్టర్ మీసాల రామకష్ణ, ఆశావర్కర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి



విద్యార్థినితో పుస్తకం చదివిస్తున్న లైబ్రేరియన్ కృష్ణమూర్తి

తెర్లాం: విద్యార్థులంతా ప్రాథమిక పాఠశాల స్థాయి నుంచే పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవడం ఎంతో మంచిదని లైబ్రేరియన్ సీహెచ్ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం అనే కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, కథలు చదివించడం, చెప్పించడం చేయించారు. అనంతరం లైబ్రేరియన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతీ విద్యార్థి పుస్తకాలు చదవాలని, దీంతో అపారమైన విజ్ఞానం అలవడుతుందన్నారు.

6 నుంచి క్రికెట్ పోటీలు

గరుగుబిల్లి: మండలంలోని రావివలసలో గుంట్రెడ్డి అప్పలనాయుడు, దశరథల జ్ఞాపకార్థం ఈ నెల 6 నుంచి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలోని మరిశర్ల వెంకటరామినాయుడు క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. విజేతలకు రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు నగదు అందజేయనున్నారు.